# చర్య

## – టి. రాఘవేంద్రరావు



బస్సులో ప్రయాణం చేస్తూ వుంటే కొత్తగా వుంది నీరజాదేవికి. భాష బొత్తిగా కొత్తకాదు. తన భాషే. మాండలిక భేదం అంతే.

తను వెళ్ళాల్సిన ఊరు దగ్గరకొస్తున్నకొద్దీ నీరజలో విసుగు తగ్గింది. ఏ మాత్రం పచ్చదనం, చెట్లు చేమలు, పైరు కనిపించలేదు. గుట్టలు, కొండలు, అనంతమైన భూమి, పైరు లేని ఎండిన పొలాలు. మనిషి ఎంతో కష్టపడితే తప్ప జీవనం సాగించడం కష్టం అనిపించింది. ప్రకృతి వరాలు ప్రసాదించిన ప్రాంతంలో జీవించడం సులువే. కానీ అందరూ అలాంటి ప్రాంతంలోనే వుండలేరు. జనం వివిధ ప్రాంతాలకు విసరివేయబడ్డారు.

స్కూళ్ళ అధికారి ఉద్యోగం మరో జన్మలో మాత్రం వద్దనుకునేది నీరజ. మగవాడి కాఠిన్యం రాదు కదా. ఎవ్వరూ ఎక్కడా సరిగ్గా పనిచేయడం లేదు. అందులోనూ పల్లెల్లోని టీచర్లు. నిజమో, అబద్ధమో వాళ్ళమీద దురభిప్రాయాలు.

బస్సు ఆగేసరికి నీరజ ఊపిరి పీల్చుకుంది. బస్టాండులో బంట్రోతు కలుసుకున్నాడు. సరాసరి నీరజనే కలుసుకుని ఆమే అధికారి అని గుర్తుపట్టాడు. ఆఫీసుకు తీసుకుపోయాడు.

ముందుభాగం ఆఫీసు. వెనకాల వుండటానికి వసతిగా వుంది. ఆరోజు ఆదివారం. గుమాస్తాలు ఇద్దరు. వాళ్ళు రాలేదు. బంట్రోతు సాయంతో సర్దుకుంది.

కాసేపటికి ఓ అమ్మాయి వచ్చింది. "నేను మీ ఆఫీసులో గుమాస్తాని. బస్ దగ్గరికి రాలేకపోయాను క్షమించండి" అంది.

మనిషి నల్లగా వుంది. మాటల్లో కృత్రిమత. సామాన్లు సర్దుకోటానికి సాయం చేసింది ఆ అమ్మాయి.

పేరు వసంత.

తెలుగు కళాసమితి
న్యూజర్సీ–రాజాలక్ష్మీ
ఫౌండేషన్‌వారి కథల
పోటీలో బహుమతి
పొందిన కథ

వార్తాపత్రికల నిండా ఉద్యమాన్ని గురించే.

నాయకులు సింహాల్లా గర్జించారు.

శపథాలు చేశారు!

మాచమ్మ కొడుకు నాయకుల ఉపన్యాసాలకు లొంగిపోయాడు.

తనూ ఉద్యమంలోకి వురికి అహో రాత్రులు కృషిచేశాడు.

ఆందోళనలకూ, అలజడులకూ నగరంలో 144 సెక్షన్ విధించారు.

వారం రోజులనుంచీ కొడుకు రిక్షా తొక్కడం లేదు.

అన్నం లేదు!

ఒకనాటి సాయంత్రం కొడుకు ఇంటికివస్తూ వుండగా బజారులో ఉద్యమకారుల నినాదాలు ప్రారంభమైనాయి. ఎటుచూసినా జనప్రవాహం. సి.ఆర్.పి. బలగం వచ్చింది. విజిల్స్... లాఠీలూ... తుపాకులు..

జనం భయంతో పరుగెడుతున్నారు.

కొంతమంది నినాదాలిస్తున్నారు. ఆ నినాదాలిస్తున్న వారిలో మాచమ్మ కొడుకు ఒకడు.

లాఠీఛార్జి, బాష్పవాయువు... ధన ధన తుపాకీల మోత.

ఎంతోమంది నడిబజారులో ప్రాణాలు వదిలారు.

అందులో మాచమ్మ కొడుకు ఒకడు.

మృతవీరుల సంస్మరణార్థం పెద్ద బహిరంగసభ ఏర్పాటుచేశారు. ఆనాటి సభలో మాచమ్మను వేదికనెక్కించి –

గతం కళ్ళముందు కనుమరుగైపోగా మాచమ్మ కళ్ళు చెమ్మగిల్లాయి.

మాచమ్మకున్న ఒక్క కొడుకు అందా పోయింది.

బ్రతుకు దుర్భరమయింది.

గడవడం కష్టమైపోగా, తన ఒక్క పొట్ట కోసం అడుక్కోవడం మొదలు పెట్టింది.

ఉద్యమం ఆగిపోయింది!

గర్జించిన నాయకులూ, శపథాలు చేసిన నాయకులూ ఎంచక్కా పదవులను అలంకరించారు.

అదిగో, ఇప్పుడు ఆ నాయకుని ఉపన్యాసం వింటోంది మాచమ్మ.

చలి ఊచి వూచి కొడుతోంది. వణకిపోతోంది. చినిగిన చీరను నిండా కప్పుకుంది. అయినా, చలి శరీరాన్ని తాకకుండా వుండటం లేదు. కర్ర ఆసరాతో మరోచేత్తో ఖాళీ పళ్ళాన్ని పట్టుకుని నిలబడింది మాచమ్మ.

రోడ్డుమీద బహిరంగసభ అయిపోయింది.

జనం వెళ్ళిపోతున్నారు. నాయకుడు వేదిక దిగి కారు దగ్గరకు వచ్చాడు.

చుట్టూ చోటా నాయకులు. పోలీసులు అంగరక్షకులుగా వుండి 'అయ్య' వారికి వినయంగా దారి చూపిస్తున్నారు.

మాచమ్మ అటువేపు నడిచింది, అయ్యవారిని పలుకరించాలని. కానీ, దుమ్ము లేపుకుంటూ కారు వేగంగా ముందుకెళ్ళిపోయింది. ఆ వెనుక మరికొన్ని కారులు.

మాచమ్మ నిట్టూర్చింది. ఇక నడవలేక ఆయాసంతో ఒక అరుగుమీద కూర్చుంది.

కడుపులో ప్రేవులు మెలికలు తిరుగుతున్నాయి. ఆకలికి తాళలేకపోతోంది. పంపుదగ్గర కాసిని మంచినీళ్ళు తాగుదామనుకుంది. చలికి వ్రేళ్ళు బిగుసుకుపోతున్నాయి. అరికాళ్ళు మండుతున్నాయి.

ఇక లాభం లేదు. ఈ రాత్రికి ఎక్కడో ఒకచోట ఇంత అన్నం సంపాదించాల్సిందే.

మాచమ్మ లేచింది. కర్రను టక టకా ఆడించుకుంటూ, చూపు ఆనని దృష్టితో తడువుకుంటూ ఇంటింటికీ తిరుగుతోంది. ఎక్కడా ఒక్క మెతుక్కూడా దొరకలేదు.

చివరి ప్రయత్నంగా –

తూలుకుంటూ, వణకుతూ ఒక డాబాముందు ఆగింది. పళ్ళాన్ని ముందుకు చాపి –

"అమ్మా! అన్నపూర్ణమ్మ తల్లీ! కాస్త అన్నం పెట్టు తల్లీ" అంది. కంఠం వణకుతోంది. చేతిలో వున్న పళ్ళెం ఏ క్షణంలోనైనా క్రింద పడేట్టుగా వుంది.

ఆ డాబాలోంచి ఏ సమాధానం రాలేదు.

కొన్ని క్షణాలు. మళ్ళీ ఆ చలివి దూసుకుంటూ –

**"అమ్మా! ఆకలికీ, చలికీ తట్టుకోలేకపోతున్నాను. కాస్త అన్నం పెట్టి పుణ్యం కట్టుకో తల్లీ" మాచమ్మ దీనంగా అర్థించింది.**

ఎవరూ పలకలేదు!

ఆ వీధి నిర్మానుష్యంగా వుంది. సందుచివర కరెంటు స్తంభం గుడ్డిగా వుంది.

ఎక్కడా ఏ విధమైన సందడి లేదు.

నిముషాలు గడుస్తున్నాయి.

"అమ్మా! కాస్త అన్నం పెట్టుతల్లీ"

భళ్ళున ఆ డాబా తలుపులు తెరచుకున్నాయి.

సింహంలా భయంకరంగా వున్న ఒక మనిషి బయటకొచ్చాడు.

హోదాగల ఆ అధికారి కళ్ళు కాగడాల్లా వున్నాయి.

మనిషి తూలిపోతున్నాడు.

"ఏమే ఎందుకా అరుపులు. వెళ్ళు... వెళ్ళు" విస్కీ వాసన.

"బాబూ! రెండురోజుల నుంచీ అన్నం లేదు. కాస్త అన్నం పెట్టించండి."

"నీక్కాదటే చెప్పేది. వెళ్ళు."

"బాబూ! ఇవాళ ఇంత అన్నం తినకపోతే చచ్చిపోతాను. మీ కాళ్ళు పట్టుకుంటాను. అమ్మగారితో చెప్పి..."

"ఎన్నిసార్లే నీకు చెప్పేది. వెళ్ళు..."

"బాబూ! కాస్త దయతలచి ఈ ముసలిదానికి..."

బండబూతులు కూస్తూ బలమైన బూటు కాలు మాచమ్మ ఎదురొమ్ముల్లో తగిలింది.

భయంతోనూ, బాధతోనూ మాచమ్మ ఆర్తనాదం లాటిది చేస్తూ కిందపడిపోయింది. చేతిలోవున్న కర్ర దూరంగా పళ్ళెం మరో ప్రక్క పడిపోయాయి.

మట్టిలోంచి లేవాలని ప్రయత్నించింది. రొమ్ములో తగిలిన బలమైన దెబ్బ పోటుగా వుంది. చలిగాలి వూచి వూచి కొడుతోంది. ఆ చీకటిలో కర్ర ఎక్కడ పడిందో తెలియలేదు. ఆ ప్రాంతమంతా చేత్తో తడివింది. ఆమె చేతికి కర్ర దొరకలేదు. కడుపులో ప్రేవులు చుట్టుకుపోతున్నాయి. శరీరం మెలికలు తిరుగుతోంది. కళ్ళల్లోనుంచి నీళ్ళు అదే పనిగా స్రవిస్తున్నాయి.

ఆ డాబా తలుపులు కొంచెంగా తెరచుకున్నాయి. లోపల నుంచి ఒక అందమైన యువతి అచ్ఛాదనం లేని శరీరంతో బయటకు తొంగిచూసింది. హోదాగల ఆ పెద్దమనిషి కోసం ఆత్రంగా ఎదురుచూస్తోంది.

**ఈ రాత్రికి ఆ ఎలుగుబంటితో గడిపితేనే తెల్లారి ఆమెకు ఉద్యోగం వచ్చేది!**

లేకపోతే కథ మామూలే! తల్లినీ, తమ్ముళ్ళనూ, చెల్లెళ్ళనూ పస్తులుంచాల్సిందే?

మాచమ్మ బాధగా మూలిగింది.

"ఇంకా ఇక్కడున్నావేమే. లే. లేచిపో..."

"బాబూ! నేను..."

మాచమ్మ మాట పూర్తి కాకుండానే మరోసారి బూటుకాలు కర్కశంగా తగిలింది.

అంతే –

మాచమ్మ మరి లేవలేదు.

పెద్ద ఆర్తనాదం చేసి నేలకు అంటుకుపోయింది.

చలిగాలి వీస్తూనే వుంది.

కొన్ని నిముషాల క్రితం చలికీ, ఆకలికీ అలమటించిపోయిన మాచమ్మను ఇప్పుడు చలి, ఆకలీ ఏమీ చెయ్యడం లేదు.

తెల్లవారింది.

జనమంతా ఎవరి పనుల్లో వారు మునిగిపోయారు.

మాచమ్మ శవం ఆ సందులో అలాగే పడివుంది.

కుక్కలు ఆశగా పొంచిచూస్తున్నాయి.

** ** **

రెండు రోజులు గడిచాక పేపర్లో ఒక మూలగా చిన్న వార్త –

"మాచమ్మ అనే ముసలావిడ చలికి తట్టుకోలేక ఫలానా ప్రాంతంలో చనిపోయింది –" అని.

*భావవీచిక 19*

## కార్మిక సూక్తులు

వేళకాని వేళ నిదుర పనికి చేటు
పొంచివున్న ప్రమాదంవేస్తుంది కాటు

ప్రతి కర్మాగారం ఓ దేవాలయం
నీ వృత్తే నీవుకొలిచే దైవం
'అశ్రద్ధ – ప్రమత్తత' నీ జోళ్ళు
కర్మాగారపు వాకిటిముందే విడు.

రూపులేని ముడిసరుకులు నీముందు
తలపుల వాకిళ్ళు మూసి, మలచు నీ
ప్రతిభకు ప్రతిరూపాలు.

నేటిపని రేపటికి వాయిదా
సోమరి వాదం
ఒళ్ళు దాచుకోని శ్రమకు ఫలితం
కార్మిక వాదం.

కొరగాని కునుకుకు మేలుకొలుపు
ఫ్యాక్టరీ సైరన్
మోతాదుకు మించిన నిదురను
తట్టిలేపదు ప్రమాదాల సైరన్.

మానవశరీరానికి ప్రతిబింబం
కర్మాగారం
ఏ భాగం చెడినా కర్మాగారం
మొదలుచెడ్డ బేరం.

ప్రతి కార్మికునికి దక్కాలి శ్రమకు
తగిన ఫలితం
భారతావని ప్రగతికి పట్టుకొమ్మ
కార్మికలోకం.

–ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*

### శిక్షణ

ఇన్‌స్పెక్టర్: దొంగతనం వృత్తి విరమించినప్పటి నుండి ఏమి చేస్తున్నావు?

మాజీ దొంగ: 'దొంగతనం చేయడమెలా' అని పుస్తకాలు రాస్తున్నా.

– సూర్యతేజ, నంద్యాల